# దేపల్లి కుమారస్వామి గౌడ్ రాజకీయ ప్రస్థానం..
# మూడు దశాబ్దాల ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనం



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి మే 4** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన దేపల్లి కుమారస్వామి గౌడ్ రాజకీయ ప్రయాణం మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో సాగుతున్న ప్రస్థానంగా నిలిచింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకత్వం వరకు ఎదిగిన తీరు ఆదర్శంగా నిలుస్తోంది.

**మాతృమూర్తి అడుగుజాడల్లో తొలి రాజకీయ పయనం**

దేపల్లి కుటుంబ రాజకీయ ప్రస్థానానికి పునాది 1995లో పడింది. కుమారస్వామి గౌడ్ తల్లి దేపల్లి జయమ్మ సింగిల్ విండో డైరెక్టరుగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజల్లో కుటుంబానికి ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పారు. ఆ సమయంలోనే ప్రజాసేవ పట్ల కుమారస్వామి గౌడ్‌కు ఆసక్తి పెరిగి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు.

**రైతు సంక్షేమానికి అండగా నిలిచిన నాయకుడు**

2005, 2013 సంవత్సరాల్లో వరుసగా సింగిల్ విండో డైరెక్టరుగా విజయం సాధించి తన నాయకత్వాన్ని మరింత బలపరిచారు. అనంతరం నందిగామ పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి రైతుల అభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ రంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు సహకారం అందించారు.

**ఎంపీటీసీగా ప్రజా విశ్వాసం**

2019లో నందిగామ-3 ఎంపీటీసీ స్థానం నుంచి పోటీ చేసి 323 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. స్థానిక ప్రజల సమస్యలపై స్పందిస్తూ గ్రామాభివృద్ధి పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. రహదారులు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారు.

**జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు**

ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు.పదవులు మారినా ప్రజల పట్ల సేవాభావం మారలేదు.. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజల మధ్యే ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం దేపల్లి కుమారస్వామి గౌడ్ ప్రత్యేకత" అని స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు దాటిన దేపల్లి కుమారస్వామి గౌడ్, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆయన అనుచరులు ఆకాంక్షిస్తున్నారు.

# అంబేద్కర్ కాలనీలో వైభవంగా పోచమ్మ ఆలయ శంకుస్థాపన






**తెలుగు జ్యోతి న్యూస్ 4 మే 2026 సంగారెడ్డి ప్రతినిధి** పదిలక్షల సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టిన జిమ్ముల గోవర్ధన్ రెడ్డి. గుమ్మడిదల మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలోని అంబేద్కర్ కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన ట్రస్టు ద్వారా సొంత నిధులతో దేవాలయం నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి మందిరం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. కాలనీవాసుల భక్తి విశ్వాసాలకు అనుగుణంగా సుమారు పది లక్షల రూపాయల సొంత నిధులతో ఆలయాన్ని నిర్మాణ బాధ్యతను తీసుకున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాసేవలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. జిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల అబిస్టం మేరకు ఆలయ నిర్మాణానికి పది లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ట్రస్టు ద్వారా మరిన్ని అభివృద్ధి సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సంజీవరెడ్డి, కుమార్ గౌడ్ ,రాజశేఖర్ కిషన్, మురళి, చక్రపాణి ,విజయలక్ష్మి ,ప్రమీల, సోనీ, కోఆప్షన్ మెంబర్ విజయ భాస్కర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,దేవాలయ కమిటీ అధ్యక్షులు ముద్దుల బాల్రెడ్డి, నాయకులు హుస్సేన్, వెంకటరామిరెడ్డి ,పొన్నాల శ్రీనివాస్ రెడ్డి ,సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్ , తుపాకుల రాజు ,శేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , అంబేద్కర్ సంఘం నాయకులు రామచంద్రయ్య ,డప్పు శీను, రాజు ,సుధాకర్, బాల్రాజ్, రాజు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో కాశ్మీర్ ఉత్సవ్ మేళా ఎగ్జిబిషన్ సందడి

షాపింగ్, ఫుడ్, గేమ్స్‌తో కుటుంబాలకు పూర్తి వినోదం

ప్రత్యేక స్టాళ్లు, జెయింట్ వీల్, కొలంబస్ వంటి రైడ్‌లు ఆకర్షణ

మహిళల ఉపకరణాలు, దుస్తులు, బొమ్మల విభిన్న స్టాళ్లు

అన్ని వయసుల వారికి సరదా కార్యక్రమాలు, పండుగ వాతావరణం






**తెలుగుజ్యోతి, నిజాంపేట్ మే 4:** నిజాంపేట్‌లో నిర్వహిస్తున్న కాశ్మీర్ ఉత్సవ్ మేళా ఎగ్జిబిషన్ సందడిగా కొనసాగుతోంది. షాపింగ్, రుచికరమైన ఆహారం, వినోదాత్మక గేమ్స్‌తో ఈ మేళా సందర్శకులను ఆకట్టుకుంటోంది. కుటుంబాలతో కలిసి ఆనందంగా గడపడానికి అనువైన వేదికగా ఇది నిలుస్తోంది. ఈ ఎగ్జిబిషన్‌లో దుస్తులు, బొమ్మలు, వివిధ రకాల ఉపకరణాల కోసం ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చెవిపోగులు, హెయిర్‌బ్యాండ్‌లు, దువ్వెనలు, క్లిప్‌లు వంటి మహిళల ఉపకరణాలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. అలాగే రుచికరమైన స్నాక్స్ మరియు భోజనాలతో ఫుడ్ స్టాళ్లు సందడి పెంచుతున్నాయి. వినోదం కోసం జెయింట్ వీల్, కొలంబస్ వంటి రైడ్‌లు ఏర్పాటు చేయడంతో చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కుటుంబానికి అనుకూలమైన గేమ్స్, ఇతర కార్యక్రమాలు కూడా అందుబాటులో ఉన్నాయి. 10 సంవత్సరాలకు పైగా అనుభవంతో నిర్వహిస్తున్న ఈ కాశ్మీర్ ఉత్సవ్ మేళా ఎగ్జిబిషన్, షాపింగ్, ఆహారం, వినోదాన్ని ఒకే చోట అందిస్తూ సందర్శకులకు మరపురాని అనుభూతిని కలిగిస్తోంది. వేలాది మంది విశ్వాసాన్ని సంపాదించిన ఈ మేళా, హైదరాబాద్‌లో ప్రముఖ వినోద వేదికగా నిలుస్తోంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రారంభం.

**తెలుగు జ్యోతి న్యూస్ మే .5 2026. సంగారెడ్డి ప్రతినిధి.**తేదీ, 6.05. 2026న 8:30 గంటలకు సదా శివపేట మార్కెట్ ఆవరణలో పీఏసిఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో డీజిఐసి చైర్మన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిచే ప్రారంభం ఉదయం తొమ్మిది గంటలకు పెద్దాపూర్ రైతువేదికలో వద్ద కొను గోలు కేంద్రం ప్రారంభం కావున ఈ కార్యక్రమానికి సదా శివపేట మండలంలోని సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు ప్రజలు కార్యకర్తలు హాజరు కాగలరని ఒగ్గు శ్రీ నివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెలియజేశారు.




## తీగపూర్ గ్రామపంచాయతీ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఘన స్వాగతం -- సన్మానించిన సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి మే 4** కొత్తూరు మండల పరిధిలోని తీగపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొంటూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వచ్ఛ మల్కాపూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ అనిల్ మరియు పంచాయతీ సభ్యులు.

**తెలుగు జ్యోతి న్యూస్ మే 5. 2026 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామాన్ని రోగ రైతంగా ,పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం స్వచ్ఛమల్కాపూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రధాన రహదారులపై ఉన్న చెత్తను స్వయంగా తొలగించారు. ఎవరైనా రోడ్ల పైన రోడ్ల కిరువైపులా చెత్త వేస్తే పంచాయతీ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని జరిమానా విధిస్తామని సర్పంచ్ అనిల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిల్ మరియు ఉప సర్పంచ్ ప్రవీణ్ తో పాటు పంచాయతీ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో ప్రజావాణి సేవలు కలెక్టర్ జైన్.




**తెలుగు జ్యోతి పత్రిక మే 5 2026 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లాలో ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

## రాబోయే వారం రోజుల్లో ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తాశీ.

రైతుల ఇబ్బందులపై తీవ్ర విమర్శలు చేసినా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామన్న మాజీ మంత్రి కేటీఆర్.




**తెలుగు జ్యోతి న్యూస్ 5. మే. 2026 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు రైతులు శనగలు వేసి నెలరోజులు గడిచిన ఇప్పటివరకు ఒక్క పైసా కూడా అందలేదని కేంద్రంలో సరిపడా సంచులు కూడా లేవని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మొక్కజొన్న కొనుగోలుకు 750 కేంద్రాలు ఏర్పాటు చేయగా ,ప్రస్తుత ప్రభుత్వం కేవలం 80 కేంద్రాలకే పరిమితమైందని విమర్శించారు. 45 డిగ్రీల ఎండలో రైతులు వడ దెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం రైతుల ను దళారుల చేతుల్లోకి నెట్టేస్తుందని ఆయన ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో వర్షం పడితే ధాన్యాన్ని కాపాడేందుకు కనీస సదుపాయాలు కూడా లేవని రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతుల నుంచి ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే వారం రోజుల్లో ఆందోళనలు మరింత ఉదృతం ఉద్ధృతం చేసి ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# సమ్మర్ లో అనారోగ్య సమస్యలున్నవాళ్లు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే

ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయి. 40 డిగ్రీలకు ఏమాత్రం తగ్గడంలేదు. హైదరాబాద్ నగరంలో సైతం ఎన్నడూ లేనివిధంగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఇలాంటి సమయంలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ ఆరోగ్యం పట్ల కాస్త శ్రద్ధ పెట్టాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండాకాలపు వేడి, మధుమేహం, గుండె జబ్బులు, ఉబ్బసం, క్యాన్సర్ వంటి సమస్యలు ఉన్నవారికే కాక ఇతరాత్ర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి కూడా అవి పెరిగేలా అనుకూల పరిస్థితులను కల్పిస్తుంది.
ఇది కూడా చదవండి.. వేసవిలో కళ్లు ఎర్రబడుతున్నాయా.. ఇవిగో చిట్కాలు..

**డీహైడ్రేషన్..**

ఈ ఎండాకాలపు వేడిలో, మధుమేహ సమస్యలు ఉన్నవారు తమ రక్తంలోని చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండేలా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. చెమటలు పట్టడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కి గురయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి రోజంతా తరచుగా నీటిని తీసుకొంటూ శరీరానికి నీటి కొరత లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. అస్సలు చక్కెర కలపని లేదా తీపి తక్కువున్న పానీయాలను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా చేసుకోవచ్చు.
ఇది కూడా చదవండి.. వేగంగా బరువు తగ్గించే ఓట్జెంపిక్ డ్రింక్ ట్రెండ్.. డైటీషియన్లు ఏమంటున్నారంటే..

**ఎండలేని సమయాల్లో..**

పగలు ఎండలేని సమయాల్లో మాత్రమే బయటికి వెళ్ళి తమ పనులను పూర్తి చేసుకోవడం, శరీరానికి గాలి బాగా




ఆడే బట్టలను వేసుకోవడం లాంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని ఓమ్ని హాస్పిటల్స్ కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డా.నాగవేందర్ రావు చెబుతున్నారు. ఇది కూడా చదవండి.. ఈ సూపర్ ఫుడ్ తీసుకుంటే ఆరోగ్యానికి ఢోకా ఉండదు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.ఖ

## పెంజర్లలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి వన్నం శ్రీనివాస్





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే 4** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ బూత్ అధ్యక్షుడు వన్నం జంగయ్య ఆధ్వర్యంలో గ్రామంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి వన్నం శ్రీనివాస్, మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి సంగెం శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రజల్లో ఆదరణ మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామనితెలిపారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, ఎల్మటి ఇంద్రసేనారెడ్డి, సంగెం శివకుమార్, ప్రభాకర్, యాదయ్య, రాము, మహేష్, పాముల శ్రీనివాస్, మంద మల్లేష్, వీర్లపల్లి రంజిత్, మాదు, బ్యాగరి శీను, గుడిపల్లి నరసింహ, కోట శ్రీశైలం, కరుణాకర్, కార్తీక్, శ్రీను, కౌశిక్, పండు, మహిపాల్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.




# మియాపూర్ ప్రశాంత్ నగర్‌లో వివాదాస్పద భూముల్లో భారీ షెడ్ నిర్మాణాలు

## సెలవు రోజుల్లో పనులు పూర్తి చేసుకోవాలని సూచనలు

## రాజకీయ అండదండలతో చెలరేగుతున్న అక్రమార్కులు



**తెలుగుజ్యోతి మియాపూర్, మే 4:** మియాపూర్ ప్రాంతంలోని ప్రశాంత్ నగర్ కాలనీలో వివాదాస్పద భూముల్లో భారీ కమర్షియల్ షెడ్ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 100 సర్వే నంబర్‌లోని ఈ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్మాణాలు సాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ భూమికి సంబంధించిన కేసు కోర్టులో కొనసాగు తున్న నేపథ్యంలో నిర్మాణాలపై స్టే ఉన్నప్పటికీ, కొందరు ప్రజాప్రతినిధులు మరియు అధికారుల అండదండలతో పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**సామాన్యులపైనే చర్యలా?**

ఇటీవల కాలనీలో ఒక వ్యక్తి తన స్థలంలో చిన్న ప్రహరీ గోడ నిర్మించగా, వెంటనే శేరిలింగంపల్లి రెవెన్యూ మరియు ఏచ్ ఏం డిఏ అధికారులు జేసీబీతో వెళ్లి కూల్చివేశారు. అయితే అదే కాలనీలో భారీ కమర్షియల్ షెడ్ నిర్మాణం జరుగుతుందని ఫిర్యాదులు వచ్చినప్పటికీ, అధికారులు అక్కడికి వెళ్లి ఎలాంటి చర్యలు తీసుకోకుండా తిరిగి వచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకే కాలనీలో చిన్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, పెద్ద అక్రమ నిర్మాణాలపై మాత్రం నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణాలకు మద్దతుగా నిలిచి అధికారులను అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సెలవు రోజుల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు**

స్థానికుల సమాచారం ప్రకారం, ప్రశాంత్ నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు ప్రధానంగా సెలవు రోజుల్లో మరియు రాత్రి వేళల్లో జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి పనులు ప్రారంభించి, ఆదివారం పూర్తిగా నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తున్నారని చెబుతున్నారు. అధికారులు పగటి పూట వెళ్లి పనులు నిలిపివేశామని చెబుతున్నప్పటికీ, రాత్రి సమయంలో నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు అంటున్నారు. కొందరు అధికారులు కూడా నిర్మాణదారులకు సెలవు రోజుల్లో పనులు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

